# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జనగామ

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES




గిరిజన యూనివర్సిటీ కోసం ములుగు గట్టమ్మ వద్ద రాష్ట్ర ప్రభుత్వం 2018లోనే కేటాయించిన స్థలం



జనగామ మండలం వడ్లకొండ చెరువులో సమృద్ధిగా జలాలు

**మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ సర్కారు కృషి**

- జిల్లాలో 2.72 కోట్ల చేప పిల్లలు పెంచేందుకు చర్యలు
- ఇప్పటికే చెరువులకు 1.20 కోట్ల సీడ్ పంపిణీ
- జలాశయాల్లో వదిలేలా అధికారుల కార్యాచరణ
- 170 మత్స్య సొసైటీల్లో 16,700 మంది సభ్యులు
- చేపల వృత్తిదారుల కోసం ప్రత్యేక ప్రణాళిక

7

# మత్స్యసిరులు..



చేపల వృత్తిపై ఆధారపడిన మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ సర్కారు ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. చేపపిల్లలను జలాశయాల్లో పెంచేందుకు కొన్నేళ్లుగా నూరు శాతం సబ్సిడీ అందిస్తున్నది. జిల్లాలోని 732 చెరువులు, ఎనిమిది దేవాదుల జలాశయాల్లో ప్రతి సంవత్సరం చేపపిల్లలను వదలుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతున్నది. 170 మత్స్యసహకార సొసైటీలుండగా, వీటిలో 16,702 మంది సభ్యులున్నారు. ఈ సంవత్సరం 2.72 కోట్ల చేపపిల్లలను జలాశయాల్లో పెంచేలా మత్స్యశాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందులో ఇప్పటికే 1.20 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదిలారు. ఈసారి కూడా వర్షాలు సమృద్ధిగా కురవడంతో జలాశయాల్లో సమృద్ధిగా నీరుంది. మరోవైపు గోదావరి జలాలను దేవాదుల రిజర్వాయర్లలో నింపడంతో ఇక్కడ కూడా చేపపిల్లలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో మత్స్యకారులు ఇక్కడి చేపలను పొరుగు జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. -జనగామ రూరల్, అక్టోబర్ 1

# గిరిజన వర్సిటీ కల సాకారం

**కేసీఆర్ సర్కారు కృషి ఫలితం**

- ఎట్టకేలకు పదేళ్ల తర్వాత ప్రకటించిన ప్రధాని మోదీ
- మేడారం వనదేవతల పేరిట విశ్వవిద్యాలయం
- ఎన్నికల వేళ బీజేపీ గిమ్మిక్కు రాజకీయాలు
- ఇన్నేళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోని కేంద్రం
- రూ.900 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన
- 335.04 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపు
- 2018 డిసెంబర్‌లోనే పూర్తయిన స్థల పరిశీలన
- జిల్లాకు కలికితురాయిగా ట్రైబల్ యూనివర్సిటీ
- ఏజెన్సీలో మిన్నంటిన సంబురం

IV

రాష్ట్ర విభజన హామీల్లో ఒక్కటైన గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగులో ఏర్పాటుచేయాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్‌ఎస్ పోరాటాలు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నోమార్లు విన్నవించినా పట్టని మోదీ సర్కారు.. తీరా ఎన్నికలు సమీపించిన వేళ గిమ్మిక్కులు చేస్తూ తెలంగాణపై ఎక్కడలేని ప్రేమను చూపిస్తున్నది. మొదటినుంచి 'తెలంగాణ ఏర్పాటు'పై విషం కక్కుతున్న ప్రధాని.. జనం ఓట్ల కోసం సీట్ల కోసం ఎట్టకేలకు ట్రైబల్ యూనివర్సిటీపై ప్రకటన చేశారు. వర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగులో ఐదేళ్ల క్రితం స్థలం కేటాయించి కేంద్రానికి అప్పగించినా తాత్సారం చేస్తూ వచ్చింది తప్ప ఎలాంటి స్పందన లేకపోవడంపై రాష్ట్ర మంత్రులు, ఎంపీలు సమయం వచ్చినప్పుడల్లా నిరసనలు తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ పోరాట ఫలితంగా గిరిజనులకు ఉన్నత విద్య సాకారం కానుండడంపై ములుగు ఏజెన్సీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. - ములుగు, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ)

## వర్గీకరణ పేర గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్న రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ నేతల మాయమాటలను నమ్మొద్దు
- సీఎం కేసీఆర్ కృషితోనే రాష్ట్రంలో అభివృద్ధి
- ప్రగతిని చూసి ఓర్వలేకే విపక్షాల ఆరోపణలు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

8



మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పెదతండా యూత్ కాంగ్రెస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## నియోజకవర్గ ప్రజలే నా బలం.. బలగం

8

- అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..
- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం

## బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- ఉనికి కోసమే ప్రతిపక్షాల ఆరోపణలు
- వచ్చే ఎన్నికల్లో ప్రజలు అఖండ విజయం చేకూర్చాలి
- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

2



బచ్చన్నపేటలో స్వచ్ఛతాహీ సేవాలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి